నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

శుక్రవారం 15 డిసెంబర్ 2023 | NAGARKURNOOL | పేజీలు : 8
FRIDAY, DECEMBER 15, 2023 | | PAGES


## ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

- విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి
- క్రీడాస్ఫూర్తిని చాటాలి
- నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్
- అట్టహాసంగా ప్రారంభమైన అండర్-14, అండర్-17 జోనల్ స్థాయి క్రీడా పోటీలు

వివరాలు 5లో..



అచ్చంపేటలోని ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న నాగర్‌కర్నూల్ కలెక్టర్ ఉదయ్‌కుమార్

## పరీక్ష నిర్వహణలో గందరగోళం

- పాలమూరు యూనివర్సిటీ సెమిస్టర్ ఎగ్జామ్స్‌లో మారిన పేపర్
- పాత సిలబస్ ప్రశ్నాపత్రాలు ఇవ్వడంతో ఖంగుతిన్న విద్యార్థులు
- 45 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైన పరీక్ష
- కప్పి పుచ్చిన పీయూ పరీక్షల నియంత్రణ ఇన్‌చార్జి
- అధికారుల నిర్లక్ష్యంపై విద్యార్థులు, తల్లిదండ్రుల అసహనం

వివరాలు 8లో..

## వామ్మో పులి



- కొల్లాపూర్ పరిసరాల్లో బెబ్బులి కలకలం
- భయం గుప్పిట్లో మత్స్యకారులు, స్థానికులు
- నల్లమలలో పెరిగిన పులుల సంఖ్య
- అప్రమత్తమైన అటవీ శాఖాధికారులు

5

# ధాన్యం @ రూ.3,545

## సన్న రకానికి రికార్డు స్థాయి ధర

ఆర్ఎన్ఆర్ ధాన్యం ధర రికార్డు సృష్టిస్తున్నది. క్వింటా ధర రూ.3,545 లభిస్తున్నది. బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో రేట్లు పలుకుతున్నాయి. గత సీజన్‌లో క్వింటాకు రూ.2,600 మాత్రమే పలికింది. ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు రూ.2,203 ఉండగా.. మార్కెట్‌లో రూ.వెయ్యి నుంచి రూ.1,200 అధికంగా వస్తున్నది. బీపీటీని అంతగా సాగు చేయకపోవడంతో సన్నాలకు డిమాండ్ పెరిగింది. హైదరాబాద్, మిర్యాలగూడతోపాటు ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి అవుతున్నది. దీనికి తోడు గత కేసీఆర్ సర్కారు తీసుకున్న చర్యలు రైతులకు ఫలితాలన్నిస్తున్నాయి. దీంతో కర్షకులు యార్డులకు బస్తాలతో పోటెత్తుతున్నారు. అన్ని మార్కెట్లలోనూ పెద్ద మొత్తంలో ధర లభిస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పాలమూరు జిల్లా వరకే ఈ సీజన్‌లో 1.90 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయగా.. 3.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారుల అంచనా..

- జడ్చర్ల, డిసెంబర్ 14

- మద్దతుకంటే రూ.1200 అధికం
- గతంలో ఎన్నడూ లేని విధంగా రేటు
- బాదేపల్లి మార్కెట్‌ను ముంచెత్తిన బస్తాలు
- రోజురోజుకూ పెరుగుతున్న ధరలు
- ధర పెరగడంతో రైతన్నల సంతోషం



సెంటర్ స్ప్రెడ్‌లో..

## ధర.. దడ



- ఉమ్మడి జిల్లాలో బియ్యం ధరలకు రెక్కలు
- వారంలోనే క్వింటాకు రూ.800 పెరుగుదల
- రూ.6,400 మార్క్‌కు చేరిన పాత బియ్యం
- హంస రకానిది అదే దారి..

4

బియ్యం ధరలకూ రెక్కలొచ్చాయి. వారంరోజుల్లోనే సన్న బియ్యం ధర రూ.800 మేర పెరిగింది. ప్రస్తుత మార్కెట్‌లో పాత బియ్యం రూ.6,400 వరకు ధర పలుకుతుండగా.. కొత్త బియ్యం క్వింటాకు రూ.5,400 వరకు ఉన్నది. గతేడాది రూ.4,400 నుంచి రూ.4,800 ధర ఉండగా.. ప్రస్తుతం ధర రూ.1200 వరకు పెరిగింది. హంస బియ్యం ధరలు సైతం అదే క్రమంలో పెరిగాయి.

- కల్వకుర్తి, డిసెంబర్ 14